బిరుదురాజు రామరాజు గారి శతజయంతి సందర్భంగా

## జాతీయ అంతర్జాల సదస్సు

# జానపద సాహిత్యం పునర్మూల్యాంకనం

## 15 ఏప్రిల్ 2025



**కళాశాల గురించి :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్దిపేట 1956వ సంవత్సరంలో ప్రకాశమానమై ఆనాడు 36 మంది విద్యార్థులతో ప్రారంభమైన మా కళాశాల నేడు 4000 పైబడిన విద్యార్థులతో విజయవంతంగా కొనసాగుతుంది. మా కళాశాల 2024వ సంవత్సరంలో NAACవారి A+ గ్రేడ్ ను సాధించింది. స్నాతకస్థాయిలో 18 విభాగాలు, స్నాతకోత్తర స్థాయిలో 9 విభాగాలతో, 95 విశాలమైన తరగతి గదులతో , 27 ప్రయోగశాలలతో, 50వేలకు పైగా పుస్తకాలు గల పోతన గ్రంథాలయంతో, శతాధికమైన సుశిక్షితులైన అధ్యాపకులతో మా కళాశాల నిర్వహించబడుతుంది.

**తెలుగు విభాగం గురించి :**

ఉమ్మడి మెదక్ జిల్లాలో 1956లో ఏర్పడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ) సిద్దిపేట , తెలుగువిభాగానికి ఘనమైన చరిత్ర ఉన్నది. శ్రీపరాశరంగోపాలకృష్ణమూర్తి నుండి డా.నందిని సిధారెడ్డి వరకు ఎందరో ప్రతిభామూర్తులు తెలుగువిభాగానికి అధ్యక్షులుగా ఉండి విద్యార్థుల్లో మంచి లక్షణాలు పెంపొందించడానికి బోధనతో పాటు వివిధ అంశాలపై సదస్సులు , కార్యశాలలు నిర్వహించడం జరిగింది, జరుగుతున్నది. తెలుగు విభాగానికి అనుబంధంగా విలువైన గ్రంథాలతో శ్రీ కెవి రాఘవాచార్య స్మారక సాహిత్యపీఠం పరిశోధన కేంద్రం ఉంది. తెలుగు విభాగం గత అయిదు సంవత్సరాలలో 20వ శతాబ్దం తెలంగాణా పద్యప్రతిభ, కథా రచన కార్యశాల, పద్యరచన కార్యశాల, బి.ఎన్. శాస్త్రి జీవితం సాహిత్యం సింపోజియం , బాలసాహిత్యం పై లిటరరీఫోరం, కమనీయం తెలుగు రామాయణం జాతీయ సదస్సు మొదలైనవి నిర్వహించింది. ఈక్రమంలోనే జానపద సాహిత్యం పునర్మూల్యాంకనం అనే జాతీయసదస్సు కోసం ఆచార్యులు,అధ్యాపకులు,పరిశోధకవిద్యార్థుల నుండి పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తుంది.

**సదస్సు ఉద్దేశం :**

తెలుగు జానపద సాహిత్యంలో విశేష పరిశోధనకు ఆద్యులు, తరాలపర్యంతపు ప్రేరకులు కీ.శే. ఆచార్య బిరుదురాజు రామరాజు గారికి శతజయంతి నమస్కృతిగా ఈ సదస్సును జరుపుతున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

జానపదసాహిత్యం ఎంతపాతదో అంతకొత్తది. సువిస్తారమైనది. సుసంపన్నమైనది. క్రియాశీలమైన గమనం కలది. సహజమైన తాత్త్వికతను కలిగినది. రాశిలో వాసిలో తెలుగు సాహిత్యప్రపంచంలో విశిష్టమైనది. చాలామంది దీన్ని కేవల గతకాలపు సాహిత్యమని భావిస్తారు. కానీ ఇది అపారమైన మానవీయ విజ్ఞానంతో కూడిన పాతబడని ప్రజలసృజన. జానపద సాహిత్యాన్ని ఆధునిక దృక్పథంతో తిరిగి పరిశీలించడం , విశ్లేషించడం తద్వారా దాని ప్రాముఖ్యతను గుర్తించడం ఈ సదస్సు మౌలికమైన ఉద్దేశ్యం. జానపద సాహిత్యంలో దాగి ఉన్న సాంస్కృతిక , సామాజిక మరియు చారిత్రక అంశాలను వెలికితీయడం , వాటిని నేటి సమాజ అవసరాలకు అన్వయించడం ఈ సదస్సు యొక్క ప్రాథమిక లక్ష్యం. జానపద సాహిత్యంలోని వివిధ ప్రక్రియలను (పాటలు, కథలు, సామెతలు, పొడుపుకథలు మొదలైనవి) లోతుగా అధ్యయనం చేయడం , వాటిని ఆధునిక మార్గ సాహిత్యంతో పోల్చి చూడడం , విలువలను మూల్యాంకనం చేసుకోవడం , వాటిలోని విశిష్టతలను గుర్తించడం ఈ సదస్సు ద్వారా తలపెట్టిన విషయం.

జానపద సాహిత్యాన్ని పరిరక్షించడం , ప్రోత్సహించడం మరియు భావితరాలకు అందించడం ఈ సదస్సు యొక్క మరో ప్రముఖ ఉద్దేశ్యం. జానపద కళాకారులను , పరిశోధకులను, సాహితీవేత్తలను ఒక వేదికపైకి తీసుకురావడం , వారి మధ్య భావాలను పంచుకోవడం , జానపద సాహిత్యంపై చర్చలు జరపడం ఈ సదస్సు ద్వారా సాధ్యమవుతుంది. జానపద సాహిత్యాన్ని పాఠ్యాంశాలలో చేర్చడం , దానిపై పరిశోధనలను ప్రోత్సహించడం, జానపద కళాకారులకు గుర్తింపు మరియు ప్రోత్సాహం అందించడం , జానపదాన్ని పునర్వివేచన చేసుకుని వర్తమాన జీవితంలో దీని ప్రాధాన్యతాక్రమాన్ని గుర్తించడం, దీన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా పునరుత్తేజ పరుచుకోవడం మేము తలపెట్టిన ఈ జానపదసాహిత్య సదస్సు ముఖ్యమైన ఆకాంక్షలు.

---

**పరిశోధన పత్రాలకు ఆహ్వానం :**

- పరిశోధన ప్రమాణాలను పాటిస్తూ వ్రాసిన వ్యాసాలను ISSN 2583-4797, సంఖ్యతో యూజీసీ పీర్ రివ్యూడ్ జర్నల్ గా గుర్తింపు పొందిన ఔచిత్యమ్ అంతర్జాల మాసపత్రిక ద్వారా ప్రచురించదలచుకున్నాం.
- పరిశోధనా పద్ధతులను పాటిస్తూ, విశ్లేషణాత్మకంగా వ్రాసిన వ్యాసాలను మాత్రమే ప్రచురణకు స్వీకరిస్తాము.
- తగిన పాదసూచికలు లేని వ్యాసాలను ప్రచురణకు స్వీకరించలేము.
- క్షేత్రపర్యటన పద్ధతిన వ్యాసాన్ని వ్రాసినవారు ఆయా వివరాలు కూడా పొందుపరచాలి.
- యూనిక్ కోడ్ ఫార్మట్ లో టైప్ చేసి పంపిన వ్యాసాలనే ప్రచురణకు స్వీకరిస్తాము.
- ఈ ప్రత్యేకసంచిక సాఫ్ట్ కాపీ రూపంలో మాత్రమే ప్రకటించబడుతుంది.
- ఎంపిక చేసిన వ్యాసాలకు ప్రాసెసింగ్ ఫీ : 1000 రూపాయలు మాత్రమే

**~: ఔచిత్యమ్ ఫార్మట్ :~**

**వ్యాససంగ్రహం :** వ్యాస పరిచయం, వ్యాసఉద్దేశ్యము, పరిశోధనపద్ధతులు మొదలైనవి ప్రతిబింబించేలా కనీసం రెండు పేరాగ్రాఫ్ లు రాయాలి.

**కీలకపదాలు :** కనీసం ఐదు పదాలు

**ఉపోద్ఘాతం :** వ్యాస ముఖ్యోద్దేశాన్ని తెలపాలి లేదా కవి పరిచయం/ వ్యాస పరిచయం వ్రాయవచ్చు. ఆ తరువాత పూర్వ పరిశోధనలకు సంబంధించిన అంశాలను సంక్షిప్తంగా చర్చించవచ్చు. (కనీసం రెండు, మూడు పేరాలు ఉండాలి)

**విషయం :** ఉపశీర్షికలు తప్పనిసరిగా ఉండాలి. సందర్భానుగుణంగా ఉటంకింపులు ఉండాలి. వ్యాస సంగ్రహంలో పేర్కొన్న పరిశోధన పద్ధతులను పాటిస్తూ, పరిశోధనాత్మకంగా వ్యాసాన్ని రాయాలి. (కనీసం ఐదు పేజీలు ఉండాలి)

**ముగింపు :** విశ్లేషణాత్మక ముగింపు ఉండాలి. (కనీసం రెండు, మూడు పేరాలు ఉండాలి)

**పాదసూచికలు :**

ఉల్లేఖనాలు, ఉటంకింపులు తప్పకుండా ఉండాలి.

**ఉపయుక్త గ్రంథసూచి :** కనీసం ఐదు పుస్తకాలను చేర్చాలి. రచయిత పేరు , ఇంటి పేరు, గ్రంథం పేరు, ప్రచురణ సంస్థ, ప్రచురణ ప్రాంతం, ప్రచురణ సంవత్సరం అనే క్రమములో ఉపయుక్త గ్రంథాలను పొందుపరచాలి.

(ఈ గ్రంథసూచిని అకారాది క్రమంలో అమర్చాలి)

*వ్యాస సంగ్రహాన్ని, పూర్తి వ్యాసాన్ని పంపవలసిన మెయిల్ అడ్రస్ : telugugdcsdpt@gmail.com*

*వ్యాస సంబంధిత సూచనలు, సలహాల కొరకు : సంపత్ కుమార్ బానోజ 9666085015*

## జానపద సాహిత్యం పునర్మూల్యాంకనం –మౌలికాంశాలు

**నవీన దృక్పథం**

జానపద సాహిత్యం : జీవకారుణ్య దృక్పథం
జానపద సాహిత్యం : పర్యావరణ దృక్పథం
జానపద సాహిత్యం : వైజ్ఞానిక దృక్పథం
జానపద సాహిత్యం : సాంస్కృతిక సహసంబంధాలు
జానపద సాహిత్యం : వృత్తులు, విద్యలు, కళలు
జానపద సాహిత్యం : వ్యక్తీకరణ విలువలు
జానపద సాహిత్యం : కుటుంబ&మానవీయ విలువలు

**చరిత్ర - సంస్కృతి**

కుల పురాణాలు : అస్తిత్వ సూచికలు
వీరగాథలు : సబ్ ఆల్టర్న్ చరిత్ర నిర్మాణం
పేరంటాళ్ళ కథలు : సంస్కరణాత్మక ఆశయాలు
పండుగల ఆహార సంస్కృతి : వైజ్ఞానిక స్పృహ
జానపద వస్తుసంస్కృతి : పునరుత్తేజ అవసరాలు
జానపద ప్రక్రియలు : సంక్షేమపథకాల లక్ష్యసాధన
లిపిరహిత భాషలు : జానపదసాహిత్య సేకరణ అవసరాలు

**వ్యక్తిత్వ వికాసం**

జానపద సాహిత్యం : ఆధ్యాత్మిక చింతన
జానపద సాహిత్యం : లౌకికజీవన సంస్కరణలు
జానపద సాహిత్యం : వైజ్ఞానికాంశాల అధ్యయనం
సామెతలు : తాత్త్విక జీవనమౌలికత
జానపద విజ్ఞానం : నామవిజ్ఞాన దృక్పథం
వారానువర్తనాలు : సున్నితత్వం, సామాజికత్వం
జానపదుల కథలు : సృజన శక్తులు

**భాష**

జానపద విజ్ఞాన పరిభాష : పదకోశ నిర్మాణావసరాలు
జానపదుల పదసృష్టి : పునర్వినిమయ అవకాశాలు
జాతీయాలు : భాషాత్మక సౌందర్యం
సామెతలు : పర్యావరణ సౌందర్యం
పొడుపుకథలు : జీవావరణ సౌందర్యం
జానపద సాహిత్యం : మరుపులు & విడుపులు
సాంస్కృతిక పదబంధాలు : వివరణగ్రంథాల ఆవశ్యకత

**ఆధునిక యుగం**

జానపద విజ్ఞానం : ప్రపంచీకరణ ప్రభావం
జానపద కళలు : వర్తమాన స్థితిగతులు
జానపద గేయం : వ్యాపారీకరణ
జానపద సాహిత్యం : మాధ్యమాల ప్రభావం
జానపద గేయాలు : సినిమారంగం
అనువర్తిత జానపదం : గుణదోషాలు
జానపదసాహిత్యసేకరణలో పాశ్చాత్యులకృషి : పునర్వివేచన

**జానపద కళారూపాలు**

జానపద కళారూపాలు : అనువర్తక అవసరాలు
ప్రచారసాధనంగా జానపదగేయం
వస్తుసంస్కృతి : వైజ్ఞానిక లక్షణాలు
జానపదుల సంగీతం : పునరధ్యయనం
ఇంద్రజాల విద్యలు : వర్తమానంలో వాటి ఉనికి
సాహితీ ప్రక్రియగా ఒగ్గుకథ గుర్తింపు
మాతృదేవతల కొలుపులు : మూలకథల పునరధ్యయనం

---

**నిర్వహణ కమిటీ**

ప్రెసిడెంట్ : డా. జి. సునీత, ప్రిన్సిపాల్
కన్వీనర్ : డా. మట్టా సంపత్కుమార్ రెడ్డి, అధ్యక్షులు, తెలుగు విభాగం
కోఆర్డినేటర్ : శ్రీ పిట్ల దాస్, సహాయాచార్యులు, తెలుగు విభాగం
కో కోఆర్డినేటర్ : శ్రీమతి నారోజు వెంకటరమణ, సహాయాచార్యులు, తెలుగు విభాగం

**సభ్యులు (అధ్యాపక బృందం-తెలుగు విభాగం)**

శ్రీ సంపత్ కుమార్ బానోజ
శ్రీమతి గూడూరి శైలజ
శ్రీ సబ్బని రామస్వామి
శ్రీ పిన్నోజి నరేశ్
శ్రీ రాగుల నర్సింలు
శ్రీ కదారి సాయి సురేశ్
శ్రీమతి చక్రహరి రమణ

**ముఖ్యమైన తేదీలు**

పత్ర సమర్పకులు వివరాల నమోదు, వ్యాస సంగ్రహం పంపడానికి చివరితేదీ : 05/04/2025
సదస్సు తేదీ : 15/04/2025
పూర్తివ్యాసాన్ని పంపడానికి చివరితేదీ : 30/04/2025

**రిజిస్ట్రేషన్ వివరాలు**

అధ్యాపకులకు 200 రూపాయలు
పరిశోధకులకు 100 రూపాయలు
Phonepe&Gpay నంబర్ : 9703817390 ( శైలజ గూడూరి )

**సలహాదారుల కమిటీ**

డా. అయోధ్యారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ (అధ్యక్షులు, జంతుశాస్త్ర విభాగం)
డా. గోపాల సుదర్శనం, పరీక్షల నియంత్రణాధికారి (అధ్యక్షులు, వాణిజ్యశాస్త్ర విభాగం)
డా. సి. హెచ్. మధుసూదన్, ఐక్యూఏసీ సమన్వయకర్త, (అధ్యక్షులు, భౌతికశాస్త్ర విభాగం)
డా. జె. ఉమామహేశ్వరి, అధ్యక్షులు, ఆంగ్ల విభాగం
డా. జి. లీలావతి, అధ్యక్షులు, హిందీ విభాగం
డా. ఖలీం మోహినొద్దీన్ , అధ్యక్షులు, ఉర్దూ విభాగం
డా. ఎం. శ్రద్ధానందం, అధ్యక్షులు, చరిత్ర విభాగం
డా. ఎ. అనూరాధ, అధ్యక్షులు, అర్థశాస్త్ర విభాగం
డా. ఎన్. హరిబాబు, , అధ్యక్షులు, రాజనీతిశాస్త్ర విభాగం
శ్రీ వి. గురుమూర్తి, అధ్యక్షులు, ప్రభుత్వ పాలనాశాస్త్ర విభాగం
డా. జి. శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు, కంప్యూటర్ సైన్స్ విభాగం
డా. డి. పవన్ కుమార్, అధ్యక్షులు, గణితశాస్త్ర విభాగం
శ్రీ ఎం. శ్రీధర్, అధ్యక్షులు, రసాయనశాస్త్ర విభాగం
డా. కె. రాణి, అధ్యక్షులు, వృక్షశాస్త్ర విభాగం
శ్రీమతి వి. రోహిణి, అధ్యక్షులు, జీవసాంకేతికశాస్త్ర విభాగం
డా. జి. మదన్ మోహన్ అధ్యక్షులు, సూక్ష్మజీవశాస్త్ర విభాగం
డా. వి. మనోహర్, ఇంచార్జ్, గ్రంథాలయ విభాగం
శ్రీ కె. విశ్వనాథం, ఇంచార్జ్, వ్యాయామవిద్య విభాగం

## జానపదం మనకు జ్ఞానపథం !

# Transaction Successful

11:19 am on 12 Feb 2025

**Paid to**

CHUNDURU VENKATA MAHALAKSHMI — ₹1,300

+919490970021

Banking Na... : Chunduru Ve...alakshmi

## Transfer Details

Transaction ID

T2502121118593491420497

Debited from

XXXX576115 — ₹1,300

UTR: 794982993102

Powered by

UPI YES BANK

# CH. S. D. ST. THERESA'S COLLEGE FOR WOMEN (A), ELURU

Autonomous since 1987 | College of Excellence | NAAC A+ 3.34/4 CGPA (V Cycle), IIC 3 ***

**INTERNATIONAL CONFERENCE on**

लोक संस्कृति : साहित्य - **Folk Culture : Literature – జానపద సంస్కృతి : సాహిత్యం**

**25 February 2025**

**IN COLLABORATION WITH**

**GINA DEVI RESEARCH INSTITUTE,BHIWANI (HARYANA) & IQAC (ST.THERESA'S COLLEGE)**

## Certificate

This is to certify that Mr./Ms./Dr./Prof. Darapureddy Kanaka Mahalakshmi

of Shri Chitturi Indrayya Memorial Govt College (A), Tanuku (Institution)

has participated/presented a paper on Janapada sahityam lo Paryavarana Spruha

| | | | |
|---|---|---|---|
| Dr.Sr.Mercy.P<br>Principal<br>Patron | Dr.Ch.V.Mahalakshmi<br>HOD, Hindi & Telugu<br>Convener | Dr.Naresh Sihag, Adv,<br>Sec,. GDRI Bhiwani (Hry,)<br>Organizer | Dr.C.A.Jyothirmayee<br>HOD, Chemistry<br>Coordinator(IQAC) |

देवानां भद्रा सुमतिर्ऋजूयताम्।। ऋ० १/८६/२

9 772395 711007

Impact Factor 8.642

ISSN : 2395-7115

April 2025

Vol.-21, Issue-4(2)

# Bohal Shodh Manjusha

AN INTERNATIONAL PEER REVIEWED, REFEREED MULTIDISCIPLINARY & MULTIPLE LANGUAGES RESEARCH JOURNAL

UGC Valid Journal (The Gazette of India, Extraordinary Part III, Section 4, Dated July 18, 2018)

# लोक संस्कृति–साहित्य

# జానపద సంస్కృతి- సాహిత్యం

# Folk Culture-Literature




## CH.S.D.ST.THERESA'S COLLEGE FOR WOMEN (A), ELURU

Autonomous since 1987, College of Excellence, NAAC A+3.34/4 CGPA (V Cycle, IIC 3 ***

ELURU, ANDHRA PRADESH—534003, INDIA

## DEPARTMENT OF HINDI & TELUGU


తమసోమా జ్యోతిర్గమయ
From Darkness to Light
CH.S.D.ST.THERESA'S COLLEGE FOR WOMEN (A),ELURU
Autonomous since 1987, College of Excellence, NAAC A+3.34/4 CGPA (V Cycle) , IIC 3 ***
In Collaboration with
GEENADEVI RESEARCH INSTITUTE, BHIWANI, HARYANA
Organizes
One Day International Conference
25th February 2025
लोक संस्कृति : साहित्य
జానపద సంస్కృతి- సాహిత్యం
Folk Culture -Literature
Keynote address
धर्मपाल महेंद्र जैन, कनाडा
Dharmapaul Mahendra Jain
Canada
Dr.P.K.Jaya Lakshmi
Reader & HOD of II Languages
St. Joseph's College for Women(A)
Visakhapatnam.
Prof. Sita Ratnam Ayyagari
Dept of Telugu
Andhra University, Visakhapatnam.
Speakers
మల్లికేశ్వర రావు కొంచాడ
Mallikeswara Rao Konchada
Melbourne, Australia
डॉ सुनीता शर्मा , न्यू ज़ीलैंड
Dr. Sunita Sharma
New Zealand
మల్లుల సత్యాదేవి
Satya Devi Mallula
Malaysia
Prof. Jeldi Vijaya Bharathi
Dept of Hindi, Andhra University
Visakhapatnam.
Organizing Committee
Chief Patron
Mother Ernestine
Fernandes
Superior & Correspondent STC
Patron
Dr.Sr.P.Mercy
Principal STC
Convener
Dr.Ch.V.Mahalakshmi
HOD of II Languages STC
Coordinator
Dr.Naresh Sihag
Secretary, GDRI

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయము | వ్యాస రచయిత | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1 | సంపాదకీయం | శ్రీమతి. వై.అరుణ ఝాన్సీ రాణి, డా. కొలిపాక అరుణ | 16-17 |
| 2 | జానపద సాహిత్యం - సంస్కృతి | ఆచార్య అయ్యగారి సీతారత్నం | 18-25 |
| 3 | జనశృతుల సామెతలు- పరిశీలన | శ్రీమతి వై. అరుణ ఝాన్సీ రాణి | 26-29 |
| 4 | కొల్లేటికోయిల 'రాణమ్మ' జానపద గేయాలు- పరిశీలన | డా. కొలిపాక అరుణ | 30- 33 |
| 5 | ఏలూరు గంగానమ్మ జాతర- ఒక పరిశీలన | బి. శంకర్, ఎస్. రవికుమార్ | 34-37 |
| 6 | జనశృతుల జానపద గేయాలు - పరిశీలన | చిలకా విజయ | 38-41 |
| 7 | బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..... | డా. గండవరపు విద్యాధరి | 42-45 |
| 8 | ఎరుకల సంస్కృతి- సంప్రదాయాలు | డా. భీమమ్మ | 46-51 |
| 9 | బంజారాల పుట్టుక, వ్యాప్తి, చరిత్ర | డా. కె. ఎల్లప్ప | 52-54 |
| 10 | జానపద గేయ సాహిత్యంలో స్త్రీ వాదం | డా. పి. నీరజ | 55-58 |
| 11 | తెలుగులో వ్యవసాయ సామెతలు- సామాజిక, సాంస్కృతిక అధ్యయనం | డా. బి. వి. ఎస్. గౌతమ | 59-62 |
| 12 | జానపద గేయాలు- మానవ జీవన ప్రతిబింబాలు | డా. టి. విమల | 63-73 |





| | | | |
|---|---|---|---|
| 13 | జానపద సాహిత్యం- జానపద ప్రక్రియలు | గోవాడ శేషారత్నం | 74-79 |
| 14 | తెలుగు సంస్కృతిలో జానపద కళలు వైభవం | పెదప్రోలు శివప్రసాద్ | 80-83 |
| 15 | జానపద సాహిత్యం మరియు మహిళల పాత్ర | శ్రీమతి.బి. శ్రీ లవ పద్మ శ్రీ | 84-87 |
| 16 | ఆదివాసి వస్తు సంస్కృతి | బొగ్గుల సమత | 88-94 |
| 17 | జానపద సాహిత్యంలో పర్యావరణ స్పృహ | శ్రీమతి దారపు రెడ్డి కనకమహాలక్ష్మి | 95-98 |
| 18 | శ్రీ వెంకటాచల మహత్మ్యం - జానపద సాహిత్యం- మహిళల పాత్ర | డా. అంగటి పైడిరాజు | 99-105 |

www.bohalshodhmanjusha.com
Impact Factor : 8.642
Bohal Shodh Manjusha　ISSN : 2395-7115
April 2025　Page No. : 95-98
AN INTERNATIONAL PEER REVIEWED, REFEREED MULTIDISCIPLINARY
& MULTIPLE LANGUAGES RESEARCH JOURNAL

# జానపద సాహిత్యంలో - పర్యావరణ స్పృహ

శ్రీమతి దారపురెడ్డి కనక మహాలక్ష్మి,

తెలుగు అధ్యాపకురాలు,

యస్. సి. ఐ. యమ్. ప్రభుత్వ కళాశాల(స్వ. ప్ర.), తణుకు,

చరవాణి నం. – 8639251531

## పరిచయం

జానపద సాహిత్యం అనేది ప్రజల జీవిత విధానాన్ని ప్రతిబింబించే అద్భుతమైన సంపద. ఇది ఆయా సమాజాల నైతిక విలువలు, ఆచార వ్యవహారాలు, జీవనశైలిని ఆవిష్కరించడమే కాకుండా, ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది. మన పూర్వీకులు ప్రకృతిని దేవతలా భావించి, దానిని పరిరక్షించాలనే సంకల్పాన్ని జానపద గేయాలు, కథలు, సామెతలు, పద్యాల ద్వారా వ్యక్తం చేశారు.

జానపద సాహిత్యంలో పర్యావరణానికి విశేష స్థానం ఉంది. చెట్లు, నదులు, పర్వతాలు, మట్టికి విశేషమైన గౌరవం ఇచ్చిన మన పూర్వీకులు, వాటిని భగవంతునిగా కొలిచేవారు. భారతీయ సాంప్రదాయంలో "వనదేవత", "గంగామాత", "భూమాత" వంటి దైవాల రూపంలో ప్రకృతిని ఆరాధించే అనేక జానపద కథలు, గేయాలు ఉన్నాయి. ఈ కథలు, గేయాలు ప్రజలకు పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని అర్థమయ్యేలా చేసేవి.

### జానపద సాహిత్యం ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశం

జానపద కథలు, గేయాలు, సామెతలు, పద్యాలు, భజనలు మొదలైనవన్నీ పర్యావరణంపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాయి. ఈ విధంగా జానపద సాహిత్యం ప్రజలకు ప్రకృతి హితమైన జీవన విధానాన్ని అలవర్చింది.

"పేదరాశి పెద్దమ్మ కథలు" – ప్రకృతి ప్రేమ

ఈ కథలు సాధారణంగా నైతికమైన పాఠాలను సమాజానికి అందించడానికి ఉపయుక్తంగా ఉంటాయి. ప్రకృతితో మనిషి సంబంధాన్ని, జంతువులతో, వృక్షాలతో మనుషులు ఎలా వ్యవహరించాలో తెలియజేస్తాయి. వాటిలో ముఖ్యంగా చెట్లు, జంతువులు, నీటి వనరులు, పక్షులు మరియు ఇతర వన్యప్రాణుల పాత్రలు ముఖ్యమైనవి.

**నాగుల చవితి" – సర్పాల ఆరాధన :-**

తెలుగులోని కొన్ని జానపద కథల్లో సర్పాల ఆరాధన మరియు వాటి పట్ల ఉన్న ఆధ్యాత్మిక గౌరవాన్ని చాటి చెబుతాయి. సర్పాలు పంటలు రక్షించే జీవులుగా, పర్యావరణానికి అవసరమైన జీవులుగా చూపిస్తాయి. ఈ కథలలో ఆత్మీయత మరియు ప్రకృతితో సహజ జీవనాన్ని పెంపొందించడమే ముఖ్యమైన సందేశం.

"గంగమ్మ తల్లి చెరువు" అనే కథలో ఎప్పుడూ నీటితో కళకళ లాడే చెరువు ఒకసారి ఎండిపోతుంది. ఊరి పెద్దలు గంగమ్మ తల్లిని పూజించి, పాత చెరువును శుభ్రం చేసి, కొత్త నీటిని అందించే ప్రయత్నం చేస్తారు. నీటి మూలాల సంరక్షణకు గ్రామ ప్రజలు ముందుకు వచ్చి చెరువును ప్రక్షాళన చేసి, కొత్త వృక్షాలను నాటతారు.

నీటి వనరులను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో ఈ కథ తెలియజేస్తుంది. ప్రజలంతా కలిసి ప్రకృతిని కాపాడినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని, వర్షాల కోసం చెరువులను శుభ్రంగా ఉంచుకోవడం, పాత వృక్షాలను సంరక్షించడం ద్వారా ఊరి అభివృద్ధి సాధ్యమని ఈ కథ సూచిస్తుంది.

**వనదేవత కథలు**

వనదేవతలు అడవులను పరిరక్షించే దేవతలుగా జానపద సాహిత్యంలో ప్రస్తావించ బడ్డాయి. పురాతన కాలంలో, అడవిని నాశనం చేస్తే వన దేవతలకు కోపం వచ్చి శపిస్తాయని ప్రజలు నమ్మేవారు.

"నల్లమడుగు వనదేవత" కథ లో, ఒక రాజు తన రాజ్యంలో కొత్త నగరాన్ని నిర్మించేందుకు అడవిలోని చెట్లను తొలగించాలని నిర్ణయించుకుంటాడు. అయితే, వనదేవతల కోపంతో విపత్తులు సంభవిస్తాయి – వర్షాభావం, కరవు, వ్యాధులు వంటివి రాజ్యాన్ని కుదిపేస్తాయి. చివరికి రాజు తన తప్పును తెలుసుకుని, తిరిగి ఆ వనాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తాడు.

ఈ కథ ప్రకృతిని నాశనం చేస్తే, మానవుడు కూడా నాశనమవుతాడనే సందేశాన్ని అందిస్తుంది.

**చెట్ల పవిత్రత గురించి కథలు**

భారతీయ జానపద సాహిత్యంలో చెట్లను పూజించే సంప్రదాయం ఉన్నది. కొన్ని కథల్లో, రావి చెట్టు, వేప చెట్టు, తులసి వంటి మొక్కల ప్రాముఖ్యతను వివరించి, వాటిని నాశనం చేయకూడదని బోధిస్తాయి.

"పుట్టి చెట్టు కథ" లో, ఒక రైతు తన పొలంలో వృద్ధ మానవునిగా రూపుదిద్దుకున్న చెట్టును నరికిపేయాలని ప్రయత్నిస్తాడు. అయితే, అతనికి చెట్టు వల్ల సమృద్ధి కలుగుతుందని తెలుసుకొని దాన్ని కాపాడతాడు. ఈ కథ ద్వారా చెట్లు మన జీవనాధారం అని, వాటిని నాశనం చేస్తే వర్షాభావం, భూకంపం వంటి విపత్తులు వస్తాయని తెలియజేస్తుంది.

**నీటి సంరక్షణకు సంబంధించిన కథలు**

ప్రాచీన కాలంలోనే నీటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు అనేక జానపద కథలు పుట్టాయి.

"పెద్దమ్మ నీటి బావి" అనే కథలో, ఒక గ్రామంలో నీటి మూలాలను కాపాడితే బావి ఎప్పుడూ నిండుగా ఉంటుందని పెద్దమ్మ చెబుతుంది. కానీ గ్రామస్తులు నీటిని అపార్థంగా వాడడం ప్రారంభించడంతో, చివరకు కరవు వస్తుంది. ఈ కథ నీటి సంరక్షణ అత్యవసరమని తెలియజేస్తుంది.

ఈ కథల ద్వారా నీటి వృథా వల్ల పరిణామాలు ఎంత భయంకరంగా ఉంటాయో ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు.

**జంతు సంరక్షణ కథలు**

జంతువులను మనుషులతో సమానంగా చూడాల్సిన అవసరం గురించి అనేక జానపద కథలు ఉన్నాయి.

"దయామయ గోవు" అనే కథలో, ఒక రైతు తన పాడిపశువును శ్రద్ధగా చూసుకుంటే, అది అతనికి అదృష్టాన్ని తెచ్చిపెడుతుందని కథనం.

మరో కథ "నక్క, కాకి నీతి" లో, అడవిలో జీవించే జంతువులు సహజ సమతుల్యతను కాపాడతాయని పేర్కొనబడింది.

ఈ కథలు జంతువుల హక్కులు, పర్యావరణ సమతుల్యత గురించి బోధించడమే కాకుండా, ప్రకృతిని కాపాడితే మనకే మేలు జరుగుతుందనే సందేశాన్ని అందిస్తాయి.

**ముగింపు**

ప్రస్తుత కాలంలో పర్యావరణ సమస్యలు ఎక్కువయ్యాయి. అరణ్యాల నాశనం, నీటి కలుషితం, గాలి కాలుష్యం, జీవ వైవిధ్యం నశించిపోతున్నాయి. ఈ సమస్యలను ఎదుర్కొనటానికి మన పూర్వీకుల జానపద సాహిత్యం నుండి నేర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

జానపద సాహిత్యం సహజ జీవన విధానానికి ప్రతిబింబంగా, మనిషి-ప్రకృతి మధ్య గల సంబంధాన్ని స్పష్టంగా వివరిస్తుంది. వాటిని మళ్లీ ప్రాచుర్యంలోకి తేవడం, పిల్లలకు, యువతకు అవగాహన కల్పించడం అనేది తప్పనిసరిగా చేయవలసిన అవసరం వుంది.

ప్రగతిని సాధించడం అంటే ప్రకృతిని నాశనం చేయడం కాదని, "ప్రకృతిని మనం కాపాడితే, అది మనల్ని కాపాడుతుంది" అని అందరికీ తెలియజేయాలి.

<u>ఆధార గ్రంథాలు</u>


1. పేటూరి ప్రభాకర్ శాస్త్రి – తెలుగు జానపద కథలు: విశ్లేషణాత్మక అధ్యయనం
2. డి.వి.కె. రామారావు – తెలుగు జానపద సాహిత్య చరిత్ర
3. మల్లంపల్లి సోమశేఖర శర్మ – పల్లె సంస్కృతి, జానపద సాహిత్యం
4. జయశ్రీ అత్తిలి – పర్యావరణం, సంస్కృతి, జానపద సాహిత్యం అనుబంధం